
# పుట్టిల్లు

మధురాంతకం రాజారాం



పెరట్లోకి వెళ్ళి కాళ్ళూ చేతులు కడుక్కుని పై గుడ్డతో ముఖం తుడుచు ంటూ గది లోకి వస్తున్న లక్ష్మీపతి వంకీ తగిలించిన తన కోటులో జేబులన్నింటినీ ద్ధగా శోధి స్తున్న అనూరాధను చూచి ్వారందగ్గరే ఆగాడు. కోటుజేబుల్ని గాలించే దురలవాటు అనూరాధకుందని లక్ష్మీపతి కిం వరకూ తెలి యదు. అనూరాధ కాపురానికివ ) అయిదేళ్ళ యింది. ఏనాడైతే ఆమె ప పుబట్టలతో, కల్యాణ తిలకంతో తనచేతిని ట్టుకుని కుడి పాదం మోపి గృహప్రవేశ చేసిందో, ఆనాటినుంచీ నేటివరకూ తనా ను, ఆమె తనను విడిచి వుండడం, తను ధిగా ఉద్యో గానికి హాజరు కావలసిన ఆఫీ సు టైంలో తప్పా సంభవించలేదు. తను అనూరాధను బాగా ఎరుగును: 'లోకంలో నీ పనికిరాని వస్తువేది' అని అర్ధరాత్రప్పు ఆమెను నిద్రలోనుంచీ లేపి అడిగినా, అనూరాధ తడుముకోకుండా 'డబ్బు' అని వాబిస్తుంది. అలాంటి అనూరాధ ఈ రో న దొంగ తనానికి సైతం శుభముహూర్త చూచుకుని బయల్దేరినట్టు, మొదటి తేదీనా ప్రశాంత సంధ్యా సమయాన అప్పుడే ఆఫీసునుంచీ వచ్చి తమ వంకీకి తగిలించిన కొ టు తాలూకు జేబుల్ని జాగ్రత్తగా పరిశోధిస్తూ వుంది: ఇది నిజంగా ఆశ్చర్యకరమైన విషయ ం.

ఉద్యోగంలో చేరి ఏడేళ్ళు పెళ్ళయి అయిదేళ్ళు. సంతానం కలిగి ేడేళ్ళు కావ స్తున్నా లక్ష్మీపతిలో చిలిపిత ం మాత్రం పూర్తిగా వుంది. (అసలు చి పితనమనేది అంతగా జీవితంపట్ల రోతబుట్టి నిర్లిప్తతతో బ్రతుకు వెళ్ళబోసే విరాగుల్లో త ్పా మిగిలిన మానవులందరిలోనూ ఎంతో కొ ంత వుండక తప్పదంటాడు లక్ష్మీపతి) ఉన్న ్టుండి తను గదిలో ప్రవేశిస్తే అనూరాధ చే ్తున్న పనికి ఆటంకం కలుగుతుంది. పైగా ఆమె మన స్తత్వాన్ని అర్థం చేసుకోడానికి కలిగిన ఒక అమూల్యమైన అవకాశాన్ని తను గోల్పోయిన వాడౌతాడు గూడా! అలా కాకూ దు. అనూ రాధ ఏంచేస్తుందో తెలుసుకోవా ...

లక్ష్మీపతి ముఖం తుడుచు కుంటూ నే హాల్లోకి వెళ్ళి పుబుసుపోకకు టేబిలుపైన పడివున్న న్యూస్ పేపరును తిరగవేస్తూ కుర్చీలో కూర్చున్నాడు. హాలు కు పడమటి వైపు గదిలో కాఫీ సేవిస్తున్న ాన్నగారితో అమ్మ ఏదో జటిలమైన సమస్య ను గురించి చర్చిస్తోంది. ఆమాటకొస్తే పార్వతమ్మకు ప్రపంచమే ఒకపెద్ద సమస్యగా గోచరిస్తుంది. ఎలాంటి సమస్యనైనా యిట్టే గాలిలో దూది పింజలా తేల్చివేయగల సీతారామయ్యగారుండ బట్టి సరిపోయిందిగానీ, లేకుంటే ఆ ఇల్లు శాశ్వతంగా పరిష్కార సాధ్యంగాని క్లిష్ట సమస్యలకు నెలవుగా మిగిలిపోయి వుండేది. అడుగులోనే హంసపాదుగా సీతారామయ్య గారు పుత్రసమేతంగా వెళ్ళి అనూరాధను చూచివచ్చిన నాటి సాయంకాలమే పార్వ తమ్మ ఒక సమస్యను, క్రాస్‌వర్డ్ పజిల్ లాంటిదాన్ని భర్త ముందుంచింది.

ఒకటి: ఆ అమ్మాయి కొద్దో గొప్పో చదువుకున్నదంటున్నారు. చదివిన అమ్మాయి అత్తమామలున్న ఇంట్లో మట్టూ మర్యాదా తెలిసి గుట్టుగా మసలుకుంటుందా? రెండు: ఆ

అమ్మాయికి తల్లీ, తండ్రీ, అక్కా చెల్లెలూ, అన్నా తమ్ముడూ ఎవరూ లేరంటున్నారు. అయితే కుర్రవాడికి 'అత్తగారిల్లు' అన్న దొకటి ఈ భూప్రపంచంలో లేనట్టే గదా! పాపం, వాడి అచ్చట్లు ముచ్చట్లు ఎలా తీరుతాయి? మూడు: తండ్రిగూడా పోయిన తర్వాత ఆ అమ్మాయి మేనమామ ఇంట్లో వుందంటున్నారు. ఆ పోయిన తండ్రి ఏమాత్రం కేమీ మిగల్చకుండానే ఎలా చనిపోగలాడు? పోనీ, అతడు మిగిల్చిన ఆస్తి ఏదైనా వుంటే అది మనదాకా వస్తుందా, రాదా? రాకపోతే మనమేమైనా చేయగలమా?

మరొకరైతే పార్వతమ్మకు సమాధానం చెప్పలేక ఆ సంబంధాని కంతటితో స్వస్తి చెప్పుకోవలసిన మాటే! కానీ పార్వతమ్మతో ముప్పై ఏళ్ళు కాపురంచేసిన సీతారామయ్యగారు అయస్కాంతంతో మిశ్రమంలోంచి ఇనుమును విడదీసినట్టు ఆ చిక్కు ప్రశ్నలకు ఇట్టే సమాధానాలు చెప్పేశారు.

—గుట్టుగా మసలుకోడంగానీ, మసలుకోకపోవడంగానీ చదువునుబట్టి వుండదు. మనిషినిబట్టి వుంటుంది. మావగారింట్లో గయ్యాళి అత్త పెత్తనంకింద వుండగలిగిన అమ్మాయి పార్వతమ్మలాంటి సాధు స్వభావం గల ఇల్లాలి దగ్గరైతే నోట్లో నాలుకలా మసలుకుంటుంది. అందుకు సందేహంలేదు. రెండోది: కుర్రాడికి అత్తగారిల్లంటూ ఒకటి వుండబోని మాట నిజమే. ఒకవిధంగా అదీ మంచికే ననుకోవచ్చు. ఇంటికంతా దీపంలా వున్నది వీడొక్కడు. పండుగనీ పబ్బమనీ వీడు మాటిమాటికీ అత్తగారింటికి పరారీ చిత్తగిస్తే ఇల్లు కళాకాంతుల్లేకుండా భూత గృహంలా తయారై వూరుకుంటుంది. వద్దు. వాడికి అత్తగారింటి అవసరమేలేదు. పార్వతమ్మ అనుకోవాలేగానీ వాడి అచ్చట్లూ ముచ్చట్లూ అన్నీ స్వగృహంలోనే సాఫీగా జరిగిపోయే అవకాశం వుంది. మూడోది: ఆ అమ్మాయి తండ్రి ఏదో మిగిల్చిపోయిన మాట వాస్తవమే! కానీ అదంతా అమ్మాయి చదువుకే దఖలు పడిపోయిందని వాళ్ళంటున్నారు. ఆ మాటనంతటితో వదిలిపెట్టడం మంచిది. ఎవడైనా బ్రతకలేని అసమర్థుడు చే వాడు స్త్రీ ధనం ఆశిస్తాడు. లక్ష్మీపతికలాంటి దురవస్థ పట్టలేదు.

సీతారామయ్యగారంత పట్టుదలగా ఈ సంబంధాన్ని వెనకేసుక రావడానికి పైకారణాలు మాత్రమేగాక, మరొక ప్రత్యేక, ప్రధాన కారణం సైతం లేకపోలేదు. అనూరాధ ఏ క్షణాన్నయితే తన కళ్ళముందు ప్రత్యక్షమైందో ఆ క్షణంనుంచీ లక్ష్మీపతి లక్ష్మీపతి కాదు! ఆమెను చూస్తూ వీడు కాఫీని చొక్కాపైన ఒలకబోసుకున్నాడు. ఆవిడ పాడుతుంటే ఆశ్చర్యంతో కొయ్యబొమ్మలా బిగుసుకపోయాడు. ఆమె గదిలోనుంచీ వెళ్ళిపోయిన తర్వాత గూడా ఆ ద్వారంవైపే చూస్తూ వుండిపోయాడు. ప్రథమవీక్షణంలోనే ప్రణయమంటే ఇదిగాక మరేమిటి? ఆవులించగానే ప్రేగులు లెక్కబెట్టి 'ఒరే లక్ష్మీపతీ! నువ్వు నా కర్థమైపోయావు' అనుకున్నారు సీతారామయ్యగారు.

సరే పెళ్ళయింది. పెళ్ళయిన క్రొత్తలో కారణమేమిటో అంతుబట్టని ఉక్రోషంతో ఈ అత్తగారా కోడలిని కాస్తా ఆరడిపెట్టడానికి ప్రయత్నించిన మాట నిజమే. తనెంతసేపు వాగినా అవతలివైపునుంచీ 'రెస్పాన్సు' లేకపోయేసరికి పార్వతమ్మ గూడా విసుగెత్తిపోయి తన ధోరణిని తానే సవరించుకునే స్థితికి వచ్చేసింది. ఈ కోడలు అందరు కోడళ్ళలాంటిది గాదు. ఇదొక ప్రత్యేక తరహా! తను వెయ్యిమాటలు చెప్పుకున్నా ఈమె వులకదు, పలకదు. అయ్యో, పాపం అని తనకు తానుగా అనుకునేటంతవరకూ ఈవిడ తనను మాట్లాడనిస్తుంది. తరువాత ఏమీ జరగనట్టు 'ఈ రోజేం పచ్చడి చేయమంటా వత్తయ్యా?' అంటూ పలకరిస్తుంది. అబ్బే, ఇదేం బాగుండడంలేదు. ఇకమీదట తను నోరు తెరవనేగూడదు!

నాలుగైదేళ్ళు గడిచిపోయాయి. పెళ్ళయిన సంవత్సరం ఒక పండుగకు సతీపతుల్ని తీసుకెళ్ళి అనూరాధ మామగారు చీరా ధోవతులు పెట్టి పంపించారు. ఆ చీర ఒక చలువకు పోయి అచ్చం మల్లుగుడ్డలా తయారై ఇల్లు చేరుకుంది. ధోవతులు మాత్రం ఆ తరువాత చంటివాడికి పొత్తిలిగుడ్డలుగా వుపకరించాయి. అంతటితో ఆ మామగారి ఆశ సైతం అనూరాధకు లేకపోయింది.

పోతే పార్వతమ్మ మట్టుకూ ప్రతిపండుగ రోజునా కుమారుడి దురదృష్టాన్ని గురించి తలపోయకుండా వుండిగలిగేది గాదు. ఏది లేకపోయినా అల్లుడనే మానవుడికి అత్తగారిల్లొకటి వుండితీరాలని చెబుతూ ఆవిడ దీర్ఘంగా నిట్టూర్చేది. ఆ నిట్టూర్పు అగ్నిబాణంలా అనూరాధ హృదయంలో నాటుకపోయింది. తనకు తల్లిదండ్రులు లేరు. ఆయనకు అత్తమామలు లేరు. శుభమా అని ఏడాది కొకసారి తనను తీసుకెళ్ళి ఆదరించి పంపేవాళ్ళు లేరు.

## 2

"దీపావళి ఎన్నిరోజులుందండీ?"

పార్వతమ్మకు తెలియక కాదు. అసలావిడకు దీపావళితర్వాత సంక్రాంతి, ఉగాది పండుగ లెప్పుడొస్తాయో గూడా తెలుసు. అయినా సీతారామయ్యగారు ముభావంగా ప్రత్యుత్తర మిచ్చారు.

"చూచారా! పండుగ కింక పది రోజుల కన్నా వ్యవధి లేదు. ఈసారైనా వాళ్ళు అమ్మాయిని తీసుకెళ్ళాలని జాబు వ్రాయలేదు. ఊఁ, ఎందుకైనా పెట్టి పుట్టాలి...."

"చనిపోతూ, చనిపోతూ గూడా నువ్వు నీ కుమారుడికి అత్తగారిల్లు లేదనే బెంగతోనే కన్ను మూస్తావల్లే వుంది. అయ్యో, వెర్రిబాగుల్దానా!" అంటూ సీతారామయ్యగారు భార్య ముఖంలోకి జాలిగా చూచారు.

"అదిగాదండీ...."

మళ్ళీ ప్రారంభించింది పార్వతమ్మ. లక్ష్మీపతి మాత్రం ఇక వినలేక చరచరా తన గదికేసి నడిచాడు. నిద్రలేచి ఏడుస్తున్న రవిని అనూరాధ సముదాయిస్తోంది. రవి దగ్గర సముదాయింపులు పనికిరావు. పుట్టుకతోనే స్వయం వ్యక్తిత్వం అలవడినవాడిలా వాడు తన కిష్టమైనప్పుడల్లా ఏడుస్తాడు. ఎప్పుడో 'ఇక చాల్లే' అనుకున్నట్టు నోరు మూసుకుని వూరుకుంటాడు.

"అబ్బే, వీడేం బిడ్డండీ!" అని విసుక్కుంటూ అనూరాధ రవిని లక్ష్మీపతి ఒడిలో దించి, తను బిరబిరా వంటగదివైపు వెళ్ళిపోయింది.

లక్ష్మీపతి కుర్రాణ్ణి వూరుకోబెట్టడానికీ శతవిధాల ప్రయత్నించాడు. కడకు వాడి ఏడుపు తారస్థాయిని అందుకోడమూ, పార్వతమ్మ వచ్చి 'అయినా యిదేనట్రా కుర్రాణ్ణి వూరడించే తీరు?' అంటూ రవిని లాక్కెళ్ళడమూ జరిగాక లక్ష్మీపతి నెమ్మదిగా ఊపిరి త్రిప్పుకోగలిగాడు.

ఆ రాత్రి పడుకున్న తర్వాత లక్ష్మీపతి మెల్లగా భార్యను కదిపించాడు.

"అనూ, మరీ నాది మందబుద్ధి! అసలే నువ్వు వట్టి మనిషివి కాకపోతివి. నీకేమైనా

కావాలని వుంటే చెప్పు. తీసుకొస్తాను."

"అదేమిటండీ, అల అడుగుతున్నారు! నాకేం కావాలి?" అంది అబ్బురంగా అనూరాధ.

"ఏదో ఒకటి! పాటవరసకు ఒక చీరనుకో! బజార్లో మంచి రకాలు వచ్చాయంటున్నారు" అని లక్ష్మీపతి భార్యని పూరించటానికి గూడా ప్రయత్నించాడు.

"ఉన్న చీరలు చాలు. తొందరపడి మీరు డబ్బు దుబారా చెయ్యకండి ..."

"పోనీ, నీ కింకేదైనా కోరిక వుంటే చెప్పగూడదా, అనూ?"

"చెప్పినా ఏం లాభం లెండి! నాకా రాత లేదు" అంటూ నిట్టూర్చింది అనూరాధ.

"అదే. అదే! చెప్పు అనూ! లోలోపల నువ్వేదో కోరుకుంటున్నావ్ ...." అన్నాడు లక్ష్మీపతి.

"చెప్పనా!" అంటూ అనూరాధ లక్ష్మీపతి కళ్ళల్లోకి చూచింది. చూస్తూ "పండగకు పుట్టింటికి వెళ్ళాలండీ! అదే నా కోరిక"అంది.

లక్ష్మీపతి మనసు చివుక్కుమంది. అరణ్యానికి వెళ్ళి మునికన్యలతో కలిసి మెలసి తిరగాలన్న సీతాదేవి కోరికలాంటిదిది! ఈమెతో ఈ విషయం ఎందుకు ప్రస్తావించానా అనిపించింది లక్ష్మీపతికి!

అయినా అతడి చిలిపితనం అతణ్ణి వూరుకోనివ్వలేదు!

"సాయంత్రం జీతం పుచ్చుకున్నానా అనూ! ఈనెల జీతం కాక పండగబోనస్ కింద మూడువందల రుపాయలు చేతికొచ్చింది. కానీ యింటికొచాక చూచుకుంటే జేబులో జీతం డబ్బులు మాత్రమే ఉన్నాయి. వందరూపాయల నోట్లు మూడూ పత్తా లేకుండా పోయాయి...."

ఊఁ ఊఁ అంటూ అనూరాధ రెండుసార్లు నిద్రమత్తులో (?) ఊఁకొట్టనైతే వూఁ కొట్టిందిగానీ డబ్బు పోయినందుకు అణుమాత్రం విచారమైనా ప్రకటించిందిగాదు!

'అమ్మ దొంగా! ఏదోవుంది నీ మనసులో. కానియ్, తెలియకపోతుందా? అనుకున్నాడు లక్ష్మీపతి.

## 3

"రాజశ్రీ అన్నగారికి—


నమస్కారాలు. గడచిన రెండు మూడేళ్ళుగా కొన్ని చిక్కుల్లోబడి సతమతమౌతూ వుండి పోయినందువల్ల అమ్మాయిని తీసుకరావడానికి వీల్లేకపోయింది క్షమించండి. ఈ దీపావళి పండుగకైనా స్వయంగా నేనే వచ్చి దంపతుల్ని వెంటబెట్టుక రావాలని ఈ క్షణం వరకూ ఎంతగానో ప్రయత్నించాను. గడియారాల కంపెనీ ఏజంటుగా వూళ్ళు తిరుగుతున్న నేను ప్రస్తుతం గుంటూరులో వున్నాను. ఇట్లాగే విశాఖదాకా వెళ్ళిరావలసిన అవసరం వుంది. నా చిక్కులిలా వున్నాయి. మీరు నాపైన పెద్ద మనసు చేసి దంపతుల్ని పండుగకు రెండు రోజులు ముందుగా ఊరికి పంపగోరుతున్నాను. ఇది నా ప్రార్థనగా భావించండి.

ఇట్లు
రామచంద్రం"

జాబును ఒకటికి రెండుసార్లుగా చదివించుకుని శ్రద్ధగా ఆలకించింది పార్వతమ్మ. అయినా ఆమె తన చెవుల్ని తానే నమ్మలేకపోయింది. "కలగాదు. వైష్ణవ మాయగ్గాదు. ఇది వాస్తవం. రామచంద్రం కోడల్ని భర్తృసమేతంగా పంపమని జాబు వ్రాశాడు" అన్నారు సీతారామయ్యగారు.

కానీ పార్వతమ్మకు తృప్తికలగలేదు. "ఏమోనండీ! నాకు నమ్మకం లేదు. ఏదీ, ఆ కవరుపైన ముద్ర చూడండి. గుంటూరు నుంచే వ్రాశారో, లేకుంటే అలాగని బుకాయిస్తున్నాడో తెలిసిపోతుంది" అంటూ ఆమె కవరు కోసం టేబిల్ చుట్టూ వెదకసాగింది.

"ఇక్కడ చూస్తావెందుకు? నీ మనమణ్ణి దుగు దాన్నేంచేశాడో?" అంటూ సీతారామయ్యగారు తప్పటడుగులు వేసుకుంటూ వీధి వైపు వెళ్తున్న రవిని చూపించారు.




రవిచేత కవరైతేవుంది. కానైతే దాని స్వరూపం మాత్రం ఆ పాటికే పూర్తిగా మారిపోయింది. వుండలా మారిన ఆ కాగితాన్ని రబ్బరుబంతిలా ఎగరవేయడంలో అది కాస్తా వెళ్ళి రోడ్డుపైన బడి. అలాగే సైడుకాలవలోకి దొర్లిపోయింది.

"నీ దగ్గర కడుపు చించుకున్నా కరిగారడీవిద్యే నంటావు. నిన్ను నమ్మించడం ఎవరితరం? పెద్దమనిషి జాబు వ్రాశాడు. పైగా యిది ప్రార్థన అంటున్నాడు. అయినా నువ్వు నమ్మవు. ఇంతకూ నిన్నిప్పుడెవరు నిర్బంధించారు? నీ కిష్టమైతే కొడుకునూ, కోడల్నీ పంపించు. లేకపోతే వూరుకో" అన్నారు సీతారామయ్యగారు.

"అయ్యో. అదేం మాటండీ! లేక లేక అతడు రమ్మని రాశాడు. అమ్మాయికీ వాళ్ళ వాళ్ళని చూచి రావాలని వుంటుంది. మధ్యలో నా కెందుకూ! వెళ్ళిరానీ" అంది పార్వతమ్మ.

అయిదు నిమిషాల తర్వాత తమలపాకులకు సున్నం రాస్తూ టేబిలు దగ్గరకు వచ్చిన పార్వతమ్మ ఈసారి నిజంగా భర్తపైకి ఒక యక్ష ప్రశ్ననే సంధించింది. "ఏమండీ! మరి అమ్మాయి. అబ్బాయి పండగకింట్లో వుండరు గదా! మనం బిక్కుబిక్కుమని ఇంట్లో ఏం చేయడం?"

"ఏం చేయడం! లోకానికంతా పండుగ. మనం మాత్రం వూరుకుంటామా? నువ్వు ఉదయాన్నే లేచి నీళ్ళు కాచి సిద్ధంగా వుంచుతావు. నేను అభ్యంగన స్నానం చేస్తాను. నువ్వు ఎంతలేదన్నా పోళీలో, గారెలో, బూరెలో...."

పార్వతమ్మ విసుగుతో భర్త మాటలకు అడ్డొచ్చి "అబ్బే, మీకేం తెలియదండీ! ఎదుటి మనిషి వుద్దేశమేమిటో తెలుసుకోరు. మీ ధోరణే మీది" అని నొచ్చుకుంది.

"చెప్పకపోతే ఎలా తెలుసుకోడం?" అంటూ సీతారామయ్యగారు ఆకుమడుపు నోట్లో వేసుకున్నారు.

"అది గాదండీ! ఎలాగూ వీళ్ళు వూరి నుండీ తిరిగి రావడానికి వారం రోజులు పడుతుంది. ఆ లోపల మనం ఎక్కడికైనా వెళ్ళి రాగూడదూ?"

'ఓహో, అదా సంగతి!' అనుకున్నారు సీతారామయ్యగారు. పార్వతమ్మకు దేశం చూడాలన్న వ్యామోహం ఆదినుంచీ వుంది. ఉద్యోగం చేసినన్ని రోజులూ సీతారామయ్యగారికి వూరు విడిచి వెళ్ళడానికి అట్టే అవకాశాలు లభించేవిగావు. ఆయన ఇరవైయేళ్ళ పొడుగునా ఎడతెరపిలేని శిరస్తాదారు ఉద్యోగం చేశారు. 'పాడు వుద్యోగం పుణ్యమా, పురుషార్థమా?' అనుకునేది పార్వతమ్మ.

చేతికర్ర తీసుకుని బయటికి వెళ్ళబోతూ సీతారామయ్యగారు "చూద్దాం! ఎక్కడికి వెళ్ళి వద్దామో ఆలోచించు" అంటూ వీధిలోకి నడిచారు.

## 4

"ఏ బండికండీ?"— కదిలిన జట్కాలో నుంచీ జట్కాసాయిబు ప్రశ్నించాడు.

"అనంతపురం వెళ్లాలిలే! ధర్మావరం బండిని అందుకోవాలి" అంటూ లక్ష్మీపతి అనూరాధ ముఖంలోకి చూచాడు. కత్తివేటుకు నెత్తురుచుక్కలేని ముఖంలో కళలు మార్చుకోడానికి అనూరాధ వ్యర్థ ప్రయత్నాలు చేస్తూ వుంది.

"ఉత్సాహంగా లేవేం అనూ! అమ్మేమయినా అందా?" అన్నాడు లక్ష్మీపతి.

"అబ్బే, ఏమంటుందామె! అది కాదండీ! అది కాదు. మరి...."

అనూరాధ మాటల కడ్డుతగిలి జట్కాసాయిబు "ధర్మావరం బండికయితే ఓ అరగంట ముందుగా బయల్దేరివుంటే బాగుండేదండీ!" అన్నాడు.

"కొంపదీసి రైలు దొరకదా యేమిటి?" అంటూ లక్ష్మీపతి ఆశ్చర్యం ప్రకటించాడు.

జట్కాసాయిబు ముక్తసరిగా "లేటయితే తప్పకుండా దొరుకుతుందండీ!" అన్నాడు.

అనూరాధ పెట్టెపైన మోచేయి మోపి లక్ష్మీపతికి దగ్గరగా జరుగుతూ "ఏమండీ! నాకు చాలా భయంగా వుంది. అసలీ సంగతి మీకు వారం రోజులు ముందే చెప్పవలసింది. భయంవల్లనే చెప్పలేకపోయాను. తీరా చెబితే మీరు కోప్పడుతారేమో!" అంది. జట్కా ఎక్కినప్పటినుంచీ అనూరాధ ఏదో చెప్పాలనుకుని నోట మాటరాక యిందుమిందు స్తంభీభూతురాలై పోతూ వుండడం లక్ష్మీపతి గమనించకపోలేదు. కడపటికి ఆమె సాహసించి తన భయాన్ని వ్యక్తంచేసిన తరువాతనయినా లక్ష్మీపతి ఆవిడ ఎందుకు కంగారు పడిపోతోందో తెలుసుకోడానికి ఆసక్తి చూపలేదు. భార్య మాటల్ని తేలిగ్గా తీసిపారేస్తూ అతడు "రైలు దొరకదనేనా అనూ? తప్పక దొరుకుతుంది" అని అనూరాధ నోరు తెరవడానికి అవకాశమివ్వకుండా జట్కాసాయిబుతో ప్రసంగం ప్రారంభించాడు—'జట్కా స్వంతమా? లేక ఎరవలా? రోజుకెంత గిట్టుబాటవుతుంది? మునిసిపాలిటీకి ఎంత రుసుం చెల్లించాలి? గుర్రానికి దాణా ఖర్చెంత?'— జట్కాతోబాటు ప్రసంగం గూడా శరవేగంగా పరుగిడుతోంది.

ఇంతజేసీ స్టేషను చేరుకునేసరికి ఆ ధర్మావరం బండి కాస్తా దాటిపోయింది.

"ఇంక ఇంటికి తిరిగిపోవలసిందే కదా అనూ?" అన్నాడు లక్ష్మీపతి.

ఒకటి రెండు క్షణాలు తటపటాయించి అనూరాధ "వెళ్ళిపోదామండీ! నా కెందుకో మనసు బాగుండడంలేదు. అసలీ ప్రయాణం మానుకుంటేనే బాగుండును" అంది.

లక్ష్మీపతి అనూరాధ మాటల్ని పెడచెవిని పెడుతూ "దించవోయ్ సాయిబూ! ట్రంకూ, బెడ్డింగూ వెయిటింగు రూంలో వుంచు. అనూ, నువ్వుగూడా వెయిటింగురూంలోనే కూచో. నేనలా వెళ్ళి రవికేమైనా తెస్తాను" అంటూ చరచరా స్టాలువైపు వెళ్ళిపోయాడు.

దిక్కులు తోచని అనూరాధ బరువుగా అడుగులు వేసుకుంటూ జట్కాసాయిబును వెంబడించింది.

రవికి బిస్కట్లు, అనూరాధకు వక్కపొట్లాలు, తనకు సిగరెట్లు కొనుక్కుని పదిపదిహేను నిమిషాలకు లక్ష్మీపతి వెయిటింగు రూంలో ప్రవేశించాడు. ఈజీచేర్లో పడుకున్న అనూరాధ భర్త రాగానే లేచి కూచుంటూ "బండి తప్పిపోయిందిగదండీ! ఇక్కడ కాలహరణం చేయడమెందుకూ? ఆ జట్కాలోనే తిరిగి వెళ్ళిపోతే సరిపోయేది" అంది.

లక్ష్మీపతి కుర్చీ దగ్గరికి లాక్కున్నాడు. సిగరెట్టు ముట్టించి పొగ వదులుతూ "నేనో కథ చెప్పనా అనూ!" అన్నాడు.

అనూరాధ బిత్తరపోయింది!

"అనగనగా ఓ అమ్మాయి. 'అమ్మాయి


## శ్రీ బాలాజీ వైద్యశాల



**సెక్సు స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర**

మార్వాడి గుడివద్ద; ఫోన్: 551, తెనాలి (ఏ. పి.)
(బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

### దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అతి సంభోగం వలన అంగము చిన్నదై సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది. స్వస్థులు), హెర్నియా (గిలక), కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టుద్వారా కూడా నయం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులకు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి. క్షయ, ఉబ్బసమునకు ఉచితం. రండి.

బ్రాంచీలు:—తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరవబడును.

అనగానే ఆమెకు స్వతహాగా పుట్టింటిపైన వెయ్యి ఆశలుంటాయని నువ్వనుకోవాలి. పాపం, ఆమెగారికి పుట్టిల్లు లేదు. తల్లిదండ్రులకు బదులు బంధువులెవరో వున్నారు. వాళ్ల రమ్మని జాబయినా వ్రాయరు. ఏం చేస్తుందా అమ్మాయి? స్వయంగా బంధువులు వ్రాసినట్టు జాబు వ్రాసి దాన్నెలాగో పోస్టు చేయించుకుంది...."

అనూరాధ ముఖం వెలవెలబోయింది.

"ఇంతపని చేసిందా! చేసిన పనికి పశ్చాత్తాపమైతే పడిందిగానీ, తరువాత ఎదురైన పరిస్థితులను ఎదుర్కొనే తెగువమాత్రం ఆమెకు బొత్తిగా లేకపోయింది. తీర్థాప్రయాణమయేంత వరకూ భర్తతో అసలు విషయం ధైర్యం చేసి చెప్పలేకపోయింది. జట్కాలో చెబుదామంటే ఆ మోటు మనిషి అవకాశమే ఇవ్వకపోయె! ఇదీ జరిగిన కథ, మిగిలిన కథ పూర్తి చేసే భారం నీది."

అనూరాధ ముఖంలో క్రమక్రమంగా వెలుగులు అలుముకున్నాయి. కనుకొలుకుల్లో ఆనందబాష్పాలు నిలిచాయి. చెదరిపోయిన భర్త క్రాపింగును సరిచేస్తూ ఆమె "అయితే ఇదంతా ఎలా తెలుసుకున్నారండీ?" అని ప్రశ్నించింది.

లక్ష్మీపతి ఓ చిరునవ్వు మాత్రమే నవ్వి వూరుకున్నాడు.

"అప్పుడే అనుకున్నాను మీరు నా అక్షరాలవి ఎలాగైనా పోల్చుకుంటారని. అనుకున్నంతా అయింది."

"పోనీలే! రవిని చేతి తీసుకో నేను కూలీని పిలిచి ట్రంకును ప్లాటుఫారం మీద వుంచమంటాను. బండి అప్పటయి అయిదు నిమిషాలయింది. ఏమిటి? మళ్ళీ ముఖం ముడుచుకపోతోందే! ధర్మవరం బండి కాదులే! కాట్పాడికి వెళ్ళి 'బృందావన్' పట్టుకున్నామంటే తెల్లవారే సరికి మద్రాసులో వుంటామన్నమాట! ఏం, సరేనా" అంటూ లక్ష్మీపతి అనూరాధ అరుణారుణ కపోలాల మీద ముద్దుగా ఒక చిటికవేసి మరింత దగ్గరగా వస్తూ "ఇదిగో అనూ! ఆ మూడు వందల రూపాయలు పెట్టె అట్టడుగున చీర మడతలో పదిలంగా వున్నాయిగదూ?" అన్నాడు.

అనూరాధ రెండు చేతుల్లో ముఖాన్ని కప్పిపెట్టుకుని ఆనందవివశతంతో ముసిముసి నవ్వులు నవ్వుకుంది.

## 5

గది అంత పెద్దదీగాదు, చిన్నదీగాదు. ఓ వైపున బాత్‌రూముంది. పంపు తిప్పడం తరువాయి, నీళ్ళు నయాగరాలాపైన దుముకుతాయి. గదిలో మంచముంది. నిలువుటద్దముంది. కుర్చీలు, బల్లలూ వున్నాయి. మంచం పైన కూర్చుని కిటికీ తెరిస్తే క్రింద రోడ్డుపైన జనసంరంభం కానవస్తుంది. పోతే అద్దె మాత్రం కొంచెం హెచ్చే! అయితేనేం! సర్వసదుపాయాలూ అందుబాటులో ఉన్నాయి. కాలింగ్‌బెల్ నొక్కితే చాలు, సర్వెంట్ బాయ్ నేనున్నానని హాజరౌతాడు. నిమిషాల మీద కావలిసిన తినుబండారాలు వేడివేడిగా బల్లపైన ప్రత్యక్ష మవుతాయి.

లక్ష్మీపతి అరగంటసేపు నిమ్మళంగా స్నానం చేశాడు. మంచంపైన మేను వాల్చాడు. రోడ్డువైపు కిటికీ తెరిచాడు. కొంతసేపు మోటారుకార్లు ఎన్నెన్ని క్రొత్త తరహాలతో తయారౌతున్నాయో గమనించాడు. రంగురంగుల చొక్కాలను చూచి నవ్వుకున్నాడు. రాత్రి బొత్తిగా నిద్రలేదు. కళ్ళు మండుతున్నాయి. అప్రయత్నంగా కళ్ళు మూతబడిపోయాయి. అతడు గాఢనిద్రలో మునిగిపోయాడు.

నిద్ర లేచేసరికి మధ్యాహ్నమైంది. ఆ పాటికి అనూరాధ రైల్లో కొన్న పత్రికలన్నీ చదవడం పూర్తయింది. వెయిటరు భోజనం తెచ్చాడు. కారం లేకపోయినా సాంబారు రుచ్యంగా వుంది. చేయి కడుక్కుంటూ లక్ష్మీపతి అనూరాధకు ప్రోగ్రాం చెప్పసాగాడు—రెండు గంటలకు బయల్దేరి మూర్‌మార్కెట్టుకు వెళ్లాలి. అక్కడినుంచి 'జూ'కు దగ్గరి దారి వుంది. 'జూ'లో సాయంత్రం వరకూ గడిచిపోతుంది. అయిదున్నరకంతా హోటలు చేరుకోవాలి. ఆరుగంటలకు భోజనం. హోటలుకు ప్రక్కన్నే థియేటరుంది. ఏదో ఇంగ్లీషు పిక్చరు! అయినా పరవాలేదు. చూస్తే ఇంగ్లీషు పిక్చరే చూడాలి. "ఇదీ అనూ, ఈ వేళ ప్రోగ్రాం" అన్నాడు లక్ష్మీపతి.

సాయంత్రం ఆరుగంటలవరకూ లక్ష్మీపతి ప్రోగ్రాం అనుకున్నట్టుగా జరిగిపోయింది. బస్సుస్టాపింగు ఆనందభవన్‌కు ఎదురుగా వుంది. అక్కడే దిగేసరికి అయిదున్నరయింది. మార్గమధ్యంలో ఒకసారి టిఫిన్ చేయడం జరిగింది గనుక యిప్పుడిప్పుడే ఆకలివేసే సూచనలు లేవు. బురదలో పడి ఒకచోట రవి బట్టల్ని ఖరాబు చేసుకున్నాడు. వాడికి దుస్తులు మార్చాలి. లేకుంటే సరాసరి సినిమాకు వెళ్ళిపోవడానికి వీలుండేది.


# అరుణా ఆంగ్లభాషా స్వబోధిని

## అరువది రోజులలో ఆంగ్లభాషను అభ్యసించండి

తెలుగు తెలిసిన వయోజనులు, స్త్రీలు టీచరు సహాయము లేకుండానే ఇంటి వద్దనే వుండి ఇంగ్లీషు నేర్చుకోవడానికి, మా "అరుణా ఆంగ్ల భాషా స్వబోధిని" కల్పతరువు వంటిది. మీ స్నేహితులతో ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకోవడానికి, ఇంకెన్నో మీకు కావలసిన విషయాల్ని గురించి ఇందులో బొమ్మలతో సహా చక్కని తేలికైన ఉదాహరణలు వున్నాయి. మీ ఆంగ్ల భాషా విజ్ఞానము నిరుపమానంగాను, ధారాళంగాను వుండేందుకు వీలుగా పూర్తి గ్రామరు పొందుపరచబడివుంది. హైస్కూలు విద్యార్థులకు కూడా ఇది మిక్కిలి ఉపయోగకరమైనది:

త్రివర్ణ ముఖచిత్రముగల జాకెట్‌తో—క్యాలికో బైండు—దాదాపు 700 పేజీలు

వెల: రూ. 10-00. పోస్టేజి రూ. 2-75. నేడే మీ కాపీకి M. O. చేయండి.

V. P. P. పద్ధతి లేదు!

**SREE ARUNA BOOK HOUSE (J)**
**1/48, Narayana Mudali St., MADRAS-1**

లక్ష్మీపతి గది తలుపు తెరిచాడు. అనూరాధ పెట్టె తీసి రవి దుస్తులకోసం వెదుకుతోంది. హోటలు గదిలో విడిది చేసినందుకు ఫలితంగా రవి కాలింగ్ బెల్ నొక్కడం నేర్చుకున్నాడు. వాడికెంతసేపు నొక్కినా తనివి తీరడంలేదు. అందువల్ల హోటలు కుర్రాడు మాటిమాటికీ లోపలికి రావడమూ, వాడికి లక్ష్మీపతి క్షమాపణ చెప్పుకోవడమూ జరిగాయి.


బిడ్డకు దుస్తులు తొడిగి అనూరాధ ముఖం కడుక్కోడానికి బాత్‌రూంలోకి వెళ్ళగానే అలవాటు మేరకు రవి కాలింగ్ బెల్ నొక్కాడు. లక్ష్మీపతి వులికిపడి, కళ్ళు పెద్దవిచేసి, నాలుక కొరుకుతూ రవిని బెదిరించి, నౌకరు కుర్రాడితో రావలసిన అవసరంలేదని చెప్పడానికి ద్వారం దగ్గరికి వెళ్ళాడు.

తలుపు తెరిచిన లక్ష్మీపతి నాలుగైదు క్షణాలపాటు ఎలక్ట్రిక్ షాక్ తిన్నవాడిలా స్తబ్ధుడైపోయాడు. ఆ దృశ్యం అలాంటిది. అప్పటికీ ఒకటిరెండుసార్లు లక్ష్మీపతి కళ్ళు నులుముకున్నాడు. తను నిద్రపోతుండడం లేదు. కాబట్టి యిది కలకాదు.. లక్ష్మీపతి తటాలున తలుపు మూశాడు. ఒక్క పరుగున బాత్‌రూంలో పడ్డాడు. "చెబుతా నువ్వు నమ్మవు. అలా వెళ్ళు అనూ! హాలవైపుకున్న కిటికీ తెరువు. పూర్తిగా తెరవకు. వెళ్ళు, నీకే తెలుస్తుంది...." అంటూ భార్యను బయటికి తరిమాడు.

అనూరాధకేమీ అర్థంకావడంలేదు. పట్నంలో ఆమె అనేక విడ్డూరాలు చూచింది. అందులో ఆడామగా చేతులు పెనవేర్చుకుని సాగిపోవడం ఒకటి. బహుశా అలాంటి విడ్డూరం మరొకటి సంభవించిందేమోనని ఆమె కుతూహలంతో కిటికీ తెరిచింది. అది కుతూహలం కలిగించే దృశ్యం కాదని ఒక క్షణంలో అనూరాధకు బోధపడింది. అసలే వట్టి బేల అనూరాధ! ఆమె నిలువునా కంపించిపోయింది.

కూలీ సామానులు తీసుకుని ముందురాగా, అతడి వెంబడే మందగమనంతో సీతారామయ్యగారు, ఆయనకు ప్రక్కగా చకచకా నడుస్తూ పార్వతమ్మ హాల్లోకి వచ్చేస్తున్నారు.

అనూరాధ కిటికీ తలుపు మూసి, చిలుకబెట్టి "ఇంకేం గతి, ఇంకేం గతి" అని తనకైనా వినబడనంత తేలిగ్గా ప్రశ్నిస్తూ లక్ష్మీపతిని సమీపించింది. "ధైర్యే సాహసే లక్ష్మీ!




ఇది దీపం షేపులో ఉన్న ఖాళీ బుట్ట. దీన్ని తీసావ్లో కవి ప్రేమను గా: అప్పుడు ఒడిన ప్రేలు వెలిగిస్తుందనుకో....

అధైర్యపడకు అనూ! ఎందుకైనా మంచిది. ఆ తలుపు గడియవేశావో లేదో చూడు! ఏ పరిస్థితుల్లోగానీ ఆ తలుపు, ఈ కిటికీ తెరవబోకు. ఇప్పటికింతే చెప్పగలను. నన్ను తీరిగ్గా ఆలోచించుకోనివ్వు. ఇక్కడినుంచీ ఎలాగైనా బయటపడాలి...."

"ఈ సంగతి అత్తయ్యకు తెలిస్తే యింకేమైనా వుందా! బ్రతికినంతకాలం ఆమె నన్ను కాపాడకుండా విడవదు! మొగుణ్ణి యిష్టమొచ్చినట్టల్లా ఆడిస్తానని నలుగురితోనూ చెప్పుకుంటుంది ఏమండీ! రాత్రికే యిక్కడినుంచీ వెళ్ళిపోయే వుపాయం ఆలోచించరూ?"

పెదవుల కడ్డంగా వ్రేలానించి 'అదే ఆలోచిస్తున్నా. ఊరుకో, వూరుకో' అన్నట్టుగా లక్ష్మీపతి అనూరాధకు సైగచేశాడు.

## 6

"ఏమిటలా తెల్లబోయి చూస్తున్నావు?"

గదిలో మంచంపైన కూర్చున్న సీతారామయ్యగారు ద్వారం దగ్గర నిల్చున్న పార్వతమ్మను ప్రశ్నించారు.

"ఎవరో దొరసానిలెండి! ఎత్తుమడమల బూట్లతో నడచిపోతూవుంది. ఆ వైపు గదుల్లో దేనిలోనో వున్నట్టుంది. పాపం. ఆమెగారి కింత రాత్రప్పుడు గూడా గొడుగొకటి అవసరమైంది. ఆ వింత చూస్తూ నిల్చున్నాను" అంది పార్వతమ్మ.

సీతారామయ్యగారు గది తలుపులు రెండూ బారగిలా తెరచి, కుర్చీ ద్వారం దగ్గరికి జరుపుకుంటూ "ఓహో! ఆ ఆంగ్లో-ఇండియన్ అమ్మాయా! ఆవిడ రూం నెంబరు సెవంటీన్‌లో వుంటున్నది" అన్నారు.

"అదెలా తెలిసిందండీ మీకు?" పార్వతమ్మ ఆశ్చర్యంతో ప్రశ్నించింది.

"మియర్ అబ్జర్వేషన్! వచ్చినప్పటినుంచీ నేనిక్కడ ఎవరెవరున్నారో గమనిస్తున్నా నన్నమాట! అదిగో, ఆ మొదటి గదిలో ఎవరో పార్సీ వాళ్ళున్నారు." అవునవునన్నట్టుగా పార్వతమ్మ తలవూపింది.

"ఆ రెండో గదిలో ఇద్దరు యువకులున్నారు. ఒకడు సిగరెట్లు తెగ కాలుస్తాడు. మరొకడు సిగరెట్లు కాలుస్తాడో లేదోగానీ నిరంతరం కూనిరాగం తీస్తుంటాడు...."


సీతారామయ్యగారు వరుసగా ఆరోనంబరు గదివరకు ఏయే గదిలో ఎవరున్నారో చెబుతూ వచ్చారు. ఏడో నంబరు గది సరిగ్గా సీతారామయ్యగారు అద్దెకు తీసుకున్న ఇరవైనాలుగో నంబరు గదికెదురుగా వుంది. కనీసం ఆ గది తలుపయినా ఒకసారి తెరుచుకుని వుంటే సీతారామయ్యగారు లోపలున్న వాళ్ళని గురించి కొంతకు కొంతైనా వూహించగలిగి వుండేవారు. ఎంతకూ ఆ గదిలో చలనమన్నమాట కనబడకపోయేసరికి సీతారామయ్యగారు అక్కడెవరో మన్నుతిన్న పాముల్లాంటి మనుషు లుండవచ్చునని అంచనా వేశారు.

"ఇక పడుకుందామండీ! మీకు నిద్ర రావడం లేదూ?" అంది పార్వతమ్మ.

సీతారామయ్యగారు మౌనంగా మంచం దగ్గరకు వెళ్ళి పైగుడ్డను తలగడపైన పరచుకుని 'హమ్మయ్య' అని ఆవులిస్తూ పరుపుపైన మేను వాల్చారు.

గదిలో వెచ్చగా వుండడంచేత సీతారామయ్యగారికి గాఢంగా నిద్రపట్టింది. కానీ పట్టిన నిద్ర అలా ఏకంగా ఉదయం ఆయిదు గంటలవరకూ కొనసాగేందుకు ఇదే మీ స్వగృహంగాదు. ఇది రాత్రి, ఇది పగలన్న తేడా లేకుండా హోటల్లో తలుపు కిరకిరలు, బూట్ల టకటకలు, కాలింగ్ బెల్ మ్రోతలు ఎడతెగకుండా వినిపిస్తుంటాయి. ఆఖరుకు నాలుగోసారి కలిగిన నిద్రాభంగంతో సీతారామయ్యగారు లేచి మంచంపైన కూర్చున్నారు. ఎవడో కుర్రాడు పైకప్పు ఎగిరిపోయేటట్టు ఏడుస్తున్నాడు!

సీతారామయ్యగారు తలుపు తెరిచి హాల్లోకి వస్తూ ఒక నిమిషంపాటు దిగ్భ్రాంతిచేత స్తబ్ధులై బొమ్మలా నిలబడిపోయారు. ఆ కుర్రవాడి గొంతుక తనకు చిరపరిచితమైందని పిస్తోంది. అబ్బే! కాదు. ఇది భ్రమ! ఎంతగా



భ్రమ అని సరిపెట్టుకో జూచినా సీతారామయ్యగారి సందేహం మాత్రం సందేహంగానే మిగిలిపోయింది.

ద్వారం దగ్గరున్న బెంచీపైన కుర్చుని సీతారామయ్యగారు ఎదుటి గదివైపు అదే పనిగా చూడసాగాడు. పది పదిహేను నిమిషాలు గడచిపోయాయి. కుర్రవాడి ఏడుపు స్థాయీ భేదాలతో ఏకధారగా సాగుతూనే వుంది. ఉన్నట్టుండి ఆ గదికున్న కిటికీ తలుపుల్లో ఒకటి నాలుగంగుళాల మేరకు తెరచుకుంది. సీతారామయ్యగారు ఉత్కంఠతో ఆ వైపుకు దృష్టి సారించారు. ఆశ్చర్యం! తెరచుకున్న కిటికీలోనుంచీ ఒక ముఖం స్పష్టాస్పష్టంగా కనిపించి మాయమైంది. మరుక్షణంలో కిటికీకి మళ్ళీ మూతబడింది!

సీతారామయ్యగారు ఆలోచనలో పడ్డారు. ఏమిటీ చిదంబర రహస్యం! గదిలో ఏడుస్తున్న గొంతు రవికంఠంలా తోచడమేమిటి? కిటికీలో కనిపించిన ముఖం లక్ష్మీపతిదిలా తోచడమేమిటి? అరవయ్యేళ్ళు దాటితే అరవైలో మరంలో అన్నారు. తను నిజంగా భ్రమించడం లేదు గదా!

కొంతసేపటికి కుర్రవాడి ఏడుపు ఆగిపోయింది. మళ్ళీ ఏదో నంబరు గదిలో నిశ్శబ్దత నెలకొన్నది. సీతారామయ్యగారు మరికొంతసేపలాగే బెంచీపైన కూర్చుని ఆ తరువాత గదిలోకి వెళ్ళి పడుకున్నారు.

## 7

"అనూ, అనూ, ఒక చిటికలో తప్పిపోయింది, గాసి లేకుంటే రాత్రి నేను మా నాన్నగారి చేతికి దొరికి పోయేవాణ్ణి" అన్నాడు లక్ష్మీపతి బ్రష్ పెట్టి పళ్ళు తోముకుంటూ.

"ఎప్పుడు? నాతో చెప్పలేదే మరి!" అంది అనూరాధ.

"గుసగుసలు పోవడం గూడా మంచిది కాదనిపించింది. అందుకే కదలకుండా పడుకున్నాను...."

"మీకేం, హాయిగా నిద్రపోయారు. నేను మాత్రం తెల్లవారులూ మేలుకునే వుండి పోయాను. ఇంకాస్సేపటికి రవి నిద్రలేస్తాడు. లేచేసరికి టిఫిన్ లేకపోతే, ఇక వాడిని వూరుకోబెట్టడం మన తరంగాదు...."

"తలుపు తెరిస్తే పట్టుబడిపోయే విపద్దశలో వున్నాం! ఏం చేద్దాంమరి? ఆ మాటకొస్తే నాకూ ఆకలిగానే వుంది." నిరుత్సాహంగా మాట్లాడుతూ కాలింగ్‌బెల్ నొక్కబోయాడు లక్ష్మీపతి.

ఇంతలో రవి లేచి కూర్చున్నాడు. అనూరాధ కోసం అటూ ఇటూ చూచాడు. ఆమె కనబడగానే 'కాఁకాఁ' అని అరిచాడు. కాఁ అంటే వాడి భాషలో కాఫీ అన్నమాట!

లక్ష్మీపతి సాహసించి కాలింగ్ బెల్ నొక్కబోయాడు. నెమ్మదిగా తలుపుకు గడియ తీసి వెనక్కు వచ్చేశాడు. అతడి వెంబడే తలుపు తీసుకుంటూ నౌఖరు కుర్రాడు వచ్చాడు.

అస్వస్థతతో బాధపడుతున్న వాడిలా లక్ష్మీపతి ముక్కుతూ, మూలుగుతూ "రెండు దోసెలు, ఆరిడ్లీలు, మూడు కాఫీలు. అర్జంటర్జంట్" అన్నాడు.

పది నిమిషాల్లో టిఫిన్ గదిలోపలికి వచ్చింది. రవి ఒక ఇడ్లీ తిని కాఫీ త్రాగి అంతటితో చాలించేశాడు. భార్యాభర్తలిద్దరూ పందెం వేసుకున్నట్టు ప్లేట్లపైన కలియబడ్డారు.

టిఫిన్ చేయడం పూర్తయింది. లక్ష్మీపతి చేయి కడుక్కోడానికి బాత్‌రూంలోకి వెళ్లాడు. టవల్ తీసుకుని అనూరాధ అతడి వెంబడే స్నానాలగదిలోకి వెళ్ళింది. ఒకటి రెండు నిమిషాల్లో ఇద్దరూ మళ్ళీ గదిలోకి వచ్చేశారు. గది తలుపులు తెరిచివుంది! గదిలో రవిలేడు!

"రవి ఏడీ? అయ్యయ్యో, తలుపు తెరుచుకుని బయటికి వెళ్ళిపోయినట్టున్నాడండీ! ఇంకేగతి?" అనూరాధ ఖిన్నురాలై పోయింది.

"డామిట్! కథ అడ్డంతిరిగింది! ఇక చింతించి లాభంలేదు" కుర్చీలో కూలబడ్డాడు లక్ష్మీపతి.

"అదేమిటండీ, అలా చూస్తున్నారు! వెళ్ళి చూడండి. బాబ్బాబూ, మీకు పుణ్యముంది. వెళ్ళరూ?"

"వెళ్తే? వాళ్ళు చూచేయరూ?"

"చూస్తేనేంరా బాబూ!" సీతారామయ్యగారు రవిని భుజంపైన వేసుకుని వస్తూ అన్నారు.

"తలగొట్టి మొలవేసేటంత తప్పు మీరేం చేశారని! ఇదిగో, అమ్మాయ్! కుర్రాణ్ణి తీసుకో. ఉత్తపుణ్యానికింతగా గాబరాపడిపోతారా ఎక్కడైనా! నలభైయేళ్ళ కాపురం చేసిన మాకే ఇలా దేశంపైన తిరగాలని వుంటే, ఇక మీకుండడంలో తప్పేమిటి?"

* * *

కాలం గడచిపోతోంది. ఇప్పటికీ లక్ష్మీపతి బంధువులో మిత్రులో ఇంటికి వచ్చినప్పుడు "మా అనూరాధ కేం తక్కువ! మదరాసులో పుట్టిల్లుంది. ఏమనుకున్నారో! మన ట్రావలెర్స్ బంగళాకంటే పెద్దది! తలుచుకుంటే టిఫిను. కోరినప్పుడు విందు. ప్రక్కన్నే థియేటరు. అయితే తిరిగి వచ్చేప్పుడు మాత్రం మనం బిల్లు చెల్లించడానికి మరచిపోగూడదు" అంటుంటాడు. ***